
Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 1 సంచిక : 152 హైదరాబాద్ సోమవారం 12-02-2024 పేజీలు : 6 వెల : రూ. 4/-




## హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న 'దక్షిణ భారత సాంస్కృతిక కేంద్రం'

**తెలంగాణ వీణ, హైదరాబాద్ :** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అయిన భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న వివిధ సంస్కృతులను, కళలను కాపాడేందుకు గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోంది. అందులో భాగంగా.. వివిధ ప్రాంతాల్లో అక్కడి సంస్కృతిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు, ప్రత్యేక పథకాలను చేపట్టింది. అందులో భాగంగానే.. సంగీతం, నాటకాలు వంటి కళలకు మరింత ప్రోత్సాహం కల్పించే లక్ష్యంతో కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలోని సంగీత, నాటక అకాడమీ ప్రాంతీయ కేంద్రం (దక్షిణ భారత కేంద్రంగా)ను హైదరాబాద్‌లో ఏర్పాటుచేయాలని సంకల్పించారు. కేంద్ర సాంస్కృతిక మంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో భాగ్యనగరంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. 'దక్షిణ భారతీయ సాంస్కృతిక కేంద్రం'గా పేరు పెట్టిన ఈ వేదిక ద్వారా.. సంగీతం, నృత్యం, నాటకం వంటి కళలను మరింత ప్రోత్సహిస్తూ.. వాటిని తర్వాతి తరాలకు చేర్చేలా కార్యక్రమాలకు రూపకల్పన జరగనుంది. తద్వారా ఇక్కడి సంగీతంతోపాటు జానపదం, గిరిజన కళారూపాలకు, నాటకాలకు మంచి ప్రోత్సాహం లభిస్తుంది. కేంద్ర సాంస్కృతిక మంత్రి జి.కిషన్ రెడ్డి



ఆధ్వర్యంలో జరగనున్న 'దక్షిణ భారతీయ సాంస్కృతిక కేంద్రం' శంకుస్థాపన కార్యక్రమానికి భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేంద్ర ప్రభుత్వ ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా.. గానగాంధర్వుడు, పద్మ అవార్డు గ్రహీత శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావుగారి శతజయంతిని 2022-23లో ఏడాదిపాటుగా నిర్వహించుకున్న సంగతి తెలిసిందే. ప్రతిష్ఠాత్మకమైన ఈ సంగీత, నాటక అకాడమీ ప్రాంతీయ కేంద్రంలో.. ఘంటసాల గారికి సరైన గౌరవాన్ని కల్పిస్తూ.. వారి శతజయంత్యుత్సవాలను పురస్కరించుకుని 'భారతీయ కళా మండపం' ఆడిటోరియంను నిర్మించాలని కేంద్ర సాంస్కృతిక శాఖ నిర్ణయించింది. ఫిబ్రవరి 12 సాయంత్రం 5 గంటలకు హైటెక్ సిటీ సమీపంలోని శిల్పకళా వేదికలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ సందర్భంగా సంగీత ప్రపంచంలో ఘంటసాల గారి భాగస్వామ్యన్ని గుర్తుచేసుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. దీంతోపాటుగా, ఈ కార్యక్రమంలోనే.. తెలుగు రాష్ట్రాల నుంచి పద్మ విభూషణ్ పొందిన గౌరవ భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, మెగాస్టార్ చిరంజీవి గారితోపాటుగా పద్మ శ్రీ అవార్డులు పొందిన వారిని కూడా కేంద్ర ప్రభుత్వం తరపున సన్మానించనున్నారు.

## సి.ఆర్.పి చేసి మహిళ ప్రాణాలు కాపాడిన ఎస్.ఐ

**తెలంగాణ వీణ, భువనగిరి :** భువనగిరి మండలం మన్నెవారిపంపు గ్రామానికి చెందిన బోయిని వెంకటమ్మ బస్సు కోసం వలిగొండ బస్టాండ్‌లో ఎదురుచూస్తుంది. అయితే ఆమె ఉన్నట్లుండి ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలిపోయింది. స్పృహ కోల్పోయి కింద పడిపోయింది. దీంతో ఏం చేయాలో తెలియని భర్త నర్సింహ రోడ్డుపై ఒక్కసారిగా కేకలు వేసాడు. ఈ క్రమంలో అటుగా వెళ్తున్న వలిగొండ ఎస్సై డి.మహేందర్ లాల్ వెంటనే అక్కడకు చేరుకున్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి ఆమెకు సీపీఆర్ చేశారు. దీంతో ఆమె ప్రాణాలు దక్కాయి. అనంతరం వెంటకమ్మను తన వాహనంలోనే స్థానిక ఆసుపత్రికి తరలించారు.



## రాష్ట్రంలో భారీగా ఎంపీడీఓల బదిలీలు




**తెలంగాణ వీణ,హైదరాబాద్ :** రాష్ట్రంలో భారీగా ఎంపీడీఓల బదిలీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. అయితే నిన్న డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఎంపీడీఓలను బదిలీ చేసింది. ఈమేరకు రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ పరిధిలో సేవలందిస్తున్న 395 మంది ఎంపీడీవోలను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సొంత జిల్లాల్లో పని చేస్తున్న వారితో పాటు మూడేళ్లకుపైగా ఒకేచోట పని చేస్తున్న ఉద్యోగులను ఇతర జిల్లాలకు బదిలీ చేయాలని గతేడాది డిసెంబర్‌లో ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఈసీ మార్గదర్శకాల మేరకు ప్రభుత్వం 395 మంది మండల పరిషత్ డెవలప్‌మెంట్ అధికారులను బదిలీ చేసింది తెలంగాణ సర్కార్. అయితే.. ఇదిలా ఉండగా.. శనివారం ప్రభుత్వం 32 మంది డిప్యూటీ కలెక్టర్లతో పాటు 132 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీజోన్-1లో 84 మంది తహసీల్దార్లు, మల్టీజోన్-2లో 48 మంది తహసీల్దార్లను బదిలీ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, రాబోయే రోజుల్లో మరికొన్ని శాఖల్లోనూ అధికారుల బదిలీలు చేపట్టనున్నట్లు తెలుస్తున్నది.

## హెచ్.ఎం.డీ.ఏ మాజీ డైరెక్టర్ బాలకృష్ణ ఆస్తుల కేసులో ఏసీబీ దూకుడు




**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** హెచ్.ఎం.డీ.ఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అక్రమాస్తుల వ్యవహారంపై ఏసీబీ దూకుడుగా వ్యవహరిస్తోంది. కస్టడీ విచారణ సమయంలో ఓ సీనియర్ ఐఏఎస్ అధికారి పేరును శివబాలకృష్ణ చెప్పడంతో.. ఆయనను విచారించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే.. న్యాయ సలహాతో నోటీసులు జారీ చేసి విచారించడానికి సిద్ధమవుతోంది ఏసీబీ. 161 కింద నోటీసులు ఇచ్చి వివరాలు సేకరించేందుకు ప్లాన్ చేస్తున్నారు ఏసీబీ అధికారులు. బాలకృష్ణ దగ్గర దొరికిన ల్యాబ్‌టాప్, సెల్‌ఫోన్లు అనాలసిస్ చేస్తున్న ఏసీబీ.. శివ బాలకృష్ణ, ఐఏఎస్ అరవింద్‌ల మధ్య జరిగిన వాట్సాప్ చాట్‌ను రిట్రీవ్ చేసేందుకు ప్రయత్నిస్తోంది.ఈ క్రమంలోనే వారి మధ్య వాట్సప్ సంభాషణలు జరిగాయని, అక్రమార్జనను ఆస్తులుగా మార్చుకునేందుకు బినామీలతోనూ సంభాషించినట్లు చెబుతున్నారు. భూములు కొని రిజిస్ట్రేషన్ చేసిన సమయంలో బినామీలు అక్కడే ఉన్నట్లు నిరూపించాల్సిన అవసరం ఏసీబీ ముందుంది. అలాగే ఐఏఎస్ అధికారికి వాటాల సొమ్మును శివబాలకృష్ణ స్వయంగా ముట్టజెప్పిన సమయంలోనూ ఇద్దరూ ఒకే చోట ఉన్నట్లు తేల్చాల్సి ఉంది. సెల్‌ఫోన్ల డేటాను వడపోసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఐఏఎస్ అరవింద్‌ను విచారించేందుకు ప్రభుత్వం అనుమతి కోరింది ఏసీబీ. ఐఏఎస్ అధికారి అదేశాల మేరకు అనుమతులు జారీ చేసి కోట్ల రూపాయలు గడించినట్లు.. ఇదే విషయాన్ని కస్టడీ సమయంలో ఏసీబీకి శివ బాలకృష్ణ వెల్లడించినట్లు సమాచారం.

## భూకబ్జాదారులపై పోలీసుల ఉక్కుపాదం

- కరీంనగర్‌లో భూకబ్జాదారులపై పోలీసుల కొరడా
- నెల రోజుల నుండి వరుసగా బీఆర్ఎస్ నేతలు, కార్పొరేటర్ల అరెస్టు
- ఇప్పటికే ఇద్దరు కార్పొరేటర్‌లు, ఒక కార్పొరేటర్ భర్త అరెస్టు
- మరికొంత మంది కార్పొరేటర్‌లకు నోటీసులు




**తెలంగాణ వీణ , కరీంనగర్ :** కరీంనగర్‌లో భూకబ్జాదారులపైనా పోలీసులు కొరడా ఝులిపిస్తున్నారు. నెల రోజుల నుండి వరుసగా బీఆర్ఎస్‌కి చెందిన నేతలు, కార్పొరేటర్లను అరెస్టు చేస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు కార్పొరేటర్‌లు, ఒక కార్పొరేటర్ భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కి పంపారు. మరికొంత మంది కార్పొరేటర్‌లకి నోటీసులు ఇచ్చి విచారణకి రావాలంటూ పోలీసులు అదేశించారు. భూకబ్జాలపైన ప్రభుత్వం భరతం పడుతుందని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. కమిషనరేట్ పరిధిలో భూ దందాలకు సంబంధించిన వ్యవహారంలో ఫిర్యాదుల పరంపర కొనసాగుతూనే ఉంది. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం ఆరంభం కావడంతో బాధితులు ఒక్కొక్కరుగా పోలీసులను ఆశ్రయించడం మొదలైంది. ప్రభుత్వ భూములతో పాటు ప్రైయివేట్ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ పెరుగుతుంది. కరీంనగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ తోట రాములు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనుచరుడిగా చెప్పుకున్న చీటి రామారావులను అరెస్ట్ చేసిన తరువాత భరోసాతో పోలీస్ స్టేషన్ మెట్లెక్కేవారి సంఖ్య పెరిగిపోతోంది. అక్రమార్కులపై ఉక్కుపాదం మోపాలని కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి నిర్ణయించుకున్నారు.

మిగతా 2వ పేజీలో....

## ఈ బడ్జెట్ ను విమర్శించిన వాళ్లు మూర్ఖులే

### -మంత్రి కోమటిరెడ్డి

- నిన్న తెలంగాణ బడ్జెట్ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ సర్కారు
- తమ బడ్జెట్ లో వాస్తవికత ఉందన్న కోమటిరెడ్డి
- బీఆర్ఎస్ నేతలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని వెల్లడి
- కేసీఆర్ ముక్కు నేలకు రాసిన తర్వాతే నల్గొండలో అడుగుపెట్టాలన్న కోమటిరెడ్డి



**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ సర్కారు నిన్న బడ్జెట్ ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. నల్గొండలో ఆయన మాట్లాడుతూ... అన్ని రంగాలకు బడ్జెట్ లో సమ ప్రాధాన్యత ఇచ్చామని స్పష్టం చేశారు. తమ బడ్జెట్ లో వాస్తవికత ఉందని అన్నారు. కేంద్రం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడితే, తాము కూడా పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెడతామని, నిన్న తాము ప్రకటించింది ఓటాన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమేనని కోమటిరెడ్డి వివరణ ఇచ్చారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు రూ.500 కోట్లు కేటాయించినట్టు తెలిపారు. త్వరలో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తామని కోమటిరెడ్డి వెల్లడించారు. తమ బడ్జెట్ ను విమర్శించిన వాళ్లు మూర్ఖులేనని హరీశ్ రావు, కేటీఆర్ లను ఉద్దేశించి పరోక్షంగా విమర్శించారు. బీఆర్ఎస్ నేతలను ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు.

మిగతా 2వ పేజీలో....

# భూకబ్జాదారులపై పోలీసుల ఉక్కుపాదం

( మొదటి పేజీ తరువాయి )

ఇందులో భాగంగా ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ (ఈఓడబ్లూ) పేరిట ప్రత్యేకంగా ఓ టీమ్ కూడా ఏర్పాటు చేశారు. బాధితులు తమకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఒక్కో కేసును దర్యాప్తు చేసే పనిలో నిమగ్నం అయింది కరీంనగర్ పోలీసు యంత్రాంగం. గత కొద్ది రోజుల నుండి అరెస్టుల పరంపర మొదలు పెట్టారు జిల్లా పోలీసులు. దీంతో బాధితులు కమిషనర్ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. బాధితులు చెప్పిన వివరాలను విన్న సీపీ సంబంధిత పోలీసు స్టేషన్లకు విచారణకు ఆదేశిస్తున్నారు. కరీంనగర్ సమీపంలో ఉన్న బొమ్మకల్‌లో ప్రభుత్వానికి చెందిన భూములు ఆక్రమించారు. చాలా ఏళ్లుగా పలువురు పోరాటం చేస్తున్నారు. అయినా అధికారుల నుంచి స్పందన రావడం లేదు. తాజాగా బొమ్మకల్ సర్పంచ్, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పురుమళ్ల శ్రీనివాస్‌పై బాధితులు కరీంనగర్ పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ పదవి అడ్డు పెట్టుకుని నకిలీ పత్రాలు సృష్టించారని బాధితులు ఆరోపించారు. 30 మందికి పైగా బాధితులము పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశామని, రెవెన్యూ రికార్డులు కూడా తారుమారు చేశారని బాధితులు పురుమళ్ల శ్రీనివాస్‌పై ఫిర్యాదు చేశారు. శ్రీనివాస్‌తో పాటు అతని అనుచరుల వల్ల తమకు ప్రాణహాని ఉందన్న బాధితులు గతంలో అతనిపై పీడీ యాక్టు పెట్టలేదని వివరించారు. కేవలం శ్రీనివాస్ కాదు చాలా మంది వీటిపై కన్ను వేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇంటి నెంబర్‌తో రిజిస్టర్ చేయించుకున్నారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రభుత్వ భూమి ఆక్రమించారాని గతంలో ఫిర్యాదు చేసారు. అదేవిధంగా రేకుర్తి, బ్యాంకు కాలనీ లో పలువురు భూములు ఆక్రమించారు. తీగలాగుంటపల్లిలో కూడా ల్యాండ్ మాఫియా రెచ్చిపోయింది. భూములు డబుల్ రిజిస్టర్ చేసినట్లుగా ఎక్కువగా బీఆర్ఎస్ నేతలపైనే ఫిర్యాదులు వస్తున్నాయి.

# రాజ్యసభ నిధుల నుండి 25 లక్షల మంజూరు

**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :** యాదవుల సామాజిక అవసరాల భవనానికి అభివృద్ధికి గాను రాజ్యసభ నిధుల నుండి 25 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరులో యాదవుల సామాజిక వర్గానికి గాను కమ్యూనిటీ హాల్ భవనాన్ని మంత్రివర్యులు కారుమూరి నాగేశ్వరరావు ఏలూరు శాసనసభ్యులు మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కాళీ కృష్ణ శ్రీనివాస్ నాని లు ప్రారంభోత్సవం ఆదివారం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి కారుమూరి మాట్లాడుతూ యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు జిల్లా కేంద్రమైన ఏలూరులో కమ్యూనిటీ హాల్ భవనాన్ని నిర్మించడం అందరికీ ఉపయోగకరమని అన్నారు దీనిని సద్వినియోగం చేసుకొని మరింత అభివృద్ధి దిశలో యాదవులు ముందుకు సాగాలని సూచించారు. ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల నాని కమ్యూనిటీ హాల్ భవనానికి 400 గజాలు స్థలం ఇవ్వడం సంతోషిదాయకమని కొనియాడారు. ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల నాని మాట్లాడుతూ కేవలం యాదవ సామాజిక వర్గానికి కాకుండా మిగిలిన అన్ని సామాజిక వర్గ ప్రజలకు అవసరాలకు



శుభ కార్యక్రమాలకు వినియోగించుకునే విధంగా ఉపయోగించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో బీసీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు 21 సంఘాలకు స్థలాలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు అంతేకాకుండా భవన నిర్మాణానికి గాను తగిన ఆర్థిక సహాయాన్ని కూడా అందించామని పేర్కొన్నారు. తొలుత యాదవ సామాజిక కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జరిగిన సభలో పలువురు నేతలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బి మస్తాన్ రావు ఏలూరు నగర మేయర్ నూర్జహాన్ ఏలూరు ఏఎంసీ చైర్మన్ ఎన్ చిరంజీవిలు యాదవ కమిటీ నేతలు ఉక్కుసూరి గోపాలకృష్ణ చిదర బోయిన శ్రీనివాసరావు గొర్ల రామారావు కిలారపు బుజ్జి ఆకుల గంగాధర్ రావు మల్లిపూడి రాజు జిల్లా స్థాయి నుంచి వివిధ గ్రామాల నుండి వచ్చిన యాదవ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం

**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :** బి.సి.,ల జాతి గౌరవాన్ని పెంచి, దేశ చరిత్రలో బి.సి లకు అన్ని రంగాలలో పెద్ద పీట వేసిన ఒకే ఒక ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. స్థానిక 32 డివిజన్ లో 14 లక్షల రూపాయలతో నిర్మించిన యాదవ సంక్షేమ కమ్యూనిటీ హాలు ను ఆదివారం మంత్రి నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసనసభ్యులు ఆళ్ళ నాని, కొఠారు అబ్బయ్య చౌదరి, ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సామజిక వర్గాలకు సామజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సమున్నత స్థానం కల్పించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. సంక్షేమం-అభివృద్ధికి సమాన ప్రాధాన్యతను ఇచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి నడిపిస్తున్నారని, ప్రభుత్వం చేపట్టిన పథకాలతో రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుండి 6 శాతానికి తగ్గిందన్నారు. విద్యా, వైద్యం నకు ప్రాధాన్యత ఇచ్చి నాడు-నేడు కార్యక్రమం ద్వారా విద్యా,



వైద్య రంగాలలో పలు సంస్కరణలు తీసుకువచ్చారని, విద్యలో దేశంలో ప్రధమ స్థానంలో ఉన్న కేరళ రాష్ట్రాన్ని దాటి మన రాష్ట్రం ప్రధమ స్థానంలో ఉందన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా బాపూజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనకు కృషి చేస్తున్నారని, ప్రజల వద్దకే పరిపాలన తీసుకువచ్చారన్నారు. దళారీల వ్యవస్థ లేకుండా రైతుల నుండి నేరుగా కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలుచేస్తున్నామన్నారు. రాజ్యసభ సభ్యులు బీడా మస్తాన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక న్యాయం చేస్తున్న ఆదర్శ నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి అని, బిసి ల అభివృద్ధి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. యాదవ సంక్షేమ కమ్యూనిటీ హాలు లో మొదటి అంతస్తు నిర్మాణానికి 15 లక్షల రూపాయలు, ఏలూరులో త్వరలో నిర్మించబోయే బిసి ల సమీకృత కమ్యూనిటీ హాలు నిర్మాణానికి 25 లక్షల రూపాయలు ఎంపీ నియోజక వర్గ అభివృద్ధి నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏలూరు శాసనసభ్యులు ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) మాట్లాడుతూ రాష్ట్ర ముఖమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారికి అన్ని రంగాలలో ప్రాధాన్యత ఇస్తున్నారని, బిసి., ల సంక్షేమానికి వేలాది కోట్ల రూపాయలతో పథకాలు అమలు చేస్తూనే, రాజకీయంగా వారికి అన్ని పదవులలో 50 శాతం కు పైగా సీట్లు



కేటాయిస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు బిసి. లను ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితం చేసి, వారి సంక్షేమాన్ని గాలికి ఒదిలేశాయన్నారు. దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ బి.సి ల సంక్షేమానికి కృషిచేస్తున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అని, బి.సి లకు సామజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా ఏలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నెరుసు చిరంజీవి యాదవ సంక్షేమ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి లక్ష రూపాయలు, కైకలూరు కు చెందిన శ్రీనివాస్ యాదవ్ లక్షా ఒక వెయ్యి నూట పదహారు రూపాయలు విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఏలూరు నగర మేయర్ షేక్ నూర్జహాన్ , ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్ బాబు, గుడిదేసి శ్రీనివాసరావు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్. పెదబాబు, రాష్ట్ర సాహిత్య మండలి చైర్ పర్సన్ పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, టిటిడి బోర్డు మెంబెర్ నెరుసు నాగసత్యం యాదవ్, కారుమూరి సునీల్ యాదవ్, పలువురు యాదవ సంఘ నాయకులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :** గొర్రెల, మేకల పెంపకం దార్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం వెనుక గల జిల్లా పశువైద్యశాల ప్రాంగణంలో నిర్మించిన జిల్లా గొర్రెల పెంపకందారులు సహకార యూనియన్ భవనాన్ని ఆదివారం మంత్రి నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు బీడా మస్తాన్ రావు,జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ గొర్రెల, మేకల పెంపకం దార్ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ తో గొర్రెలను అందిస్తున్నదన్నారు. గొర్రెల, మేకల ఆరోగ్య సంరక్షణ, అభివృద్ధికి



రాష్ట్రంలో 4 ప్రదేశాలలో 4 కోట్ల రూపాయలతో సంరక్షణ యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గొర్రెల, మేకల అభివృద్ధి సహకార ఫెడరేషన్ చైర్మన్ జి. ప్రకాష్ యాదవ్, పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి. నెహ్రు బాబు, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మి నారాయణ, కారుమూరి సునీల్ యాదవ్, వై.ఎస్.ఆర్.సి పి . జిల్లా బి.సి. సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, టిటిడి బోర్డు మెంబెర్ నెరుసు నాగసత్యం యాదవ్ , పలువురు యాదవ సంఘ నాయకులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వాన్ని తరిమికొడదాం

## 16న జరగబోవు సమ్మెను జయప్రదం చేయండి -కార్మిక సంఘాల వెల్లడి

**తెలంగాణ వీణ, ఏపీ బ్యూరో :** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక ప్రైవేటీకరణ విధానాలను నిరసిస్తూ మరియు రైతు వ్యతిరేక ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మెను గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని ఏఐటియుసి ఏలూరు ఏరియా కమిటీ సమావేశం కార్మిక వర్గానికి రైతులకు ప్రజలకు పిలుపునిచ్చింది. ఆదివారం నాడు స్థానిక స్ఫూర్తి భవనంలో ఏఐటియుసి ఏలూరు ఏరియా కమిటీ సమావేశం ఏరియా అధ్యక్షులు కె కృష్ణమాచార్యులు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే మాట్లాడుతూ భారతదేశ కార్మిక వర్గం ఎన్నో పోరాటాలు మరెన్నో త్యాగాలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించుకుంటే గత పది సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం 44 చట్టాలని రద్దుచేసి నాలుగు కార్మిక కోడ్లను తీసుకొచ్చి కార్మిక హక్కులను కాలరాసిందని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను కార్పొరేట్ శక్తులకు వ్యక్తులకు అప్పగిస్తూ ప్రైవేటీకరణ ప్రభుత్వం చేస్తుందని ప్రభుత్వ విధానాలను డాంగే దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఫిబ్రవరి 16 కార్మిక సమ్మెలో కార్మికులు ఉద్యోగులు శ్రామికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ 2014 2019 ఎన్నికల సందర్భంగా బిజెపి పార్టీ దేశ ప్రజలకు ముఖ్యంగా రైతులకు యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో




పూర్తిగా వైఫల్యం చెందిందని పేర్కొన్నారు. దేశ రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని గ్రామీణ పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేస్తూ ఏడాదికి 200 రోజులు పని దినాలు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తూ రైతులకు మద్దతు ధర గ్యారెంటీ చట్టాన్ని తీసుకురావాలని 2020 విద్యుత్తు సంస్కరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16న గ్రామీణ భారత్ బందులో రైతులు గ్రామీణ పేదలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొవాలని ఆయన కోరారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 16వ తేదీ సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ ఇచ్చిన కార్మిక సమ్మెను జిల్లాలో జయప్రదం చేయడం కోసం ఫిబ్రవరి 13 సాయంత్రం 5 గంటలకు ఏలూరు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో సిఐటియు ఐఎఫ్టియు ఏఐటీయూసీ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సుని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏఐటీయూసీ ఏలూరు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు కే కృష్ణమాచార్యులు ఏ అప్పలరాజు మాట్లాడుతూ ఏలూరు ఏరియాలో ఏఐటీయూసీ నిర్వహిస్తున్న కార్యకలాపాలను వివరించారు. సమావేశంలో ఏఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వి దత్తు ఏలూరు పట్టణ పొగాకు పనివాళ్ల సంఘం కార్యదర్శి పుప్పాల శ్రీనివాసరావు ఏలూరు పట్టణ ఆటో మెకానిక్స్ యూనియన్ నాయకులు కార్టూన్ శ్రీధర్ తదితరులు మాట్లాడారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చాం..
హైదరాబాద్

# కేసీఆర్‌పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు





**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** ముక్కు నేలకు రాసిన తర్వాతే నల్గొండలో కేసీఆర్ అడుగు పెట్టాలంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. నల్గొండ క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కోమటిరెడ్డి.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. నల్గొండ జిల్లాకు కేసీఆర్ చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. జిల్లాను బీఆర్ఎస్ నాశనం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుర్చీ వేసుకుని ఎస్ఎల్‌బీసీని పూర్తి చేస్తామని చెప్పిన కేసీఆర్.. మాట తప్పారన్నారు. ఇప్పుడు ఏం ముఖం పెట్టుకుని కేసీఆర్ మళ్లీ నల్గొండకు వస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ ముక్కు నేలకు రాసి నల్గొండకు రావాలని.. బీఆర్ఎస్ సభ రోజున జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతే కేసీఆర్ ప్రసంగించాలని డిమాండ్ చేశారు.జిల్లా ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన మాట తప్పడంపై నల్గొండ పట్టణంలో వినూత్న రీతిలో నిరసన చేపడుతున్నామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. కేసీఆర్ కోసం ఓ కుర్చీ, దానిపై పింక్ టవల్, ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు.

మరోవైపు.. రాష్ట్ర బడ్జెట్ మీద కూడా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. రాష్ట్ర బడ్జెట్ పూర్తిగా ప్రజా యోగ్యమైందని వెల్లడించారు.అన్ని రంగాల్లో బడ్జెట్‌లో సమ ప్రాధాన్యత ఇచ్చామని కోమటిరెడ్డి వివరించారు. తమ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. అన్ని రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. ఇది కేవలం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ మాత్రమేనని.. కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టిన తర్వాత పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెడతామన్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించినట్టుగా చెప్పుకొచ్చారు. బడ్జెట్‌ను విమర్శించే స్థాయి ఎవరికీ లేదని చెప్పుకొచ్చారు. బడ్జెట్ మీద విమర్శలు చేస్తున్న హరీశ్ రావు, కేటీఆర్ మూర్ఖులంటూ విమర్శలు చేశారు.

కాళేశ్వరం మేడిగడ్డపై చర్చా వేదికలో అందరూ పాల్గొనాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రాజెక్టులు కేంద్రానికి అప్పగించేందుకు ఒప్పుకుంటూ కేఆర్ఎంబీ ఫైళ్లపై సంతకం పెట్టింది కేసీఆర్, హరీష్‌రావేనని మంత్రి మరోసారి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన దుర్మార్గుడు కేసీఆర్ అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దొంగ దీక్షలతో కేసీఆర్ తెలంగాణ తెచ్చినట్టు చెప్పుకుంటున్నారంటూ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

# నేను శపించడం వల్లే కేసీఆర్ ఓడిపోయారు..



**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ లో అసెంబ్లీ ఎన్నికలు, తెలంగాణతో సహా దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలకు సమయం దగ్గరవుతున్న వేళ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ.పాల్ చేసిన కామెంట్లు ఇంట్రెస్టింగ్ గా మారాయి. తాను శపించడం వల్లే కేసీఆర్, కేటీఆర్ ఓడిపోయారని చెప్పారు. తన దీవెనల వల్లే రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని చెప్పారు. సొంత ఛారిటీ కింద ఐదు లక్షల కోట్ల రూపాయలు పంచినట్లు తెలిపారు. సొంత చార్టెడ్ ఫ్లైట్స్ లో తిరిగిన తను ఇప్పుడు ప్రపంచాన్ని వదలిపెట్టి పల్లెల్లో తిరుగుతున్నానన్నారు. ఇలా తెలుగు రాష్ట్రాల్లోనే తిరగడం ప్రపంచంలోనే ఎనిమిదో వింత అని పేర్కొన్నారు. ప్రధాని మోదీ అవినీతిని వేలెత్తి చూపిస్తున్నా ప్రజల్లో మాత్రం మార్పు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాశాంతి పార్టీకి 54 శాతం ఓటు బ్యాంకు ఉందని అన్ని ఛానల్స్ సర్వే నివేదికలు వేశాయని కేఏ.పాల్ వివరించారు.

"ఎన్టీఆర్, బాలయోగికి భారతరత్న ఇవ్వాలి. పవన్ కళ్యాణ్ కు బీజేపీతో అంటకాగాల్సిన అవసరం ఏముంది. ప్రజారాజ్యం ద్వారా చిరంజీవి సీఎం అనుకుంటే కాంగ్రెస్ కు అమ్మేశారు. ఇప్పుడు పవన్ కళ్యాణ్ పొత్తుల కోసం మోదీ, చంద్రబాబు చుట్టూ తిరుగుతున్నారు. ప్రశ్నిస్తామని పార్టీ పెట్టి 25 సీట్లకు అమ్ముడుపోయారు. చంద్రబాబును బిల్ గేట్స్ కు పరిచయం చేసింది నేనే. చంద్రబాబు నాతో ఎన్నిసార్లు భేటీ అయ్యారో చెప్పాలి. జగన్ సిద్ధం- పవన్ మేమూ సిద్ధం- చంద్రబాబు సంసిద్ధం అంటున్నారు. సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. దగ్గుబాటి పురంధేశ్వరి బీజేపీకి ఎలా అమ్ముడుపోయారో అర్థం కావడం లేదు. ఆంధ్ర ప్రజల కోసం, రాష్ట్రం కోసం ప్రధాని మోదీ ఏం చేశారో పురంధేశ్వరి చెప్పాలి" అని కేఏపాల్ డిమాండ్ చేశారు.

# బాల్క సుమన్‌కు నోటీసులు



**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** భారత్ రాష్ట్ర సమితి అధినేత, ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్‌పై ఘాటు విమర్శలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సర్వత్రా విమర్శలు చెలరేగుతున్నాయి. బీఆర్ఎస్ నాయకులు ఆయనపై మండిపడుతున్నారు. నిప్పులు చెరుగుతున్నారు. మాటలదాడికి దిగారు.తాజాగా- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, చెన్నూర్ మాజీ శాసన సభ్యుడు బాల్క సుమన్.. రేవంత్ రెడ్డిపై రెచ్చిపోయారు. ఘాటు విమర్శలు చేశారు. అనేక ఆరోపణలను సంధించారు. ముఖ్యమంత్రిని ఏకవచనంతో సంబోధిస్తూ ఎదురుదాడికి దిగారు. కాంగ్రెస్ పార్టీకి పెద్ద పాలేరుగా అభివర్ణించారు. మంచిర్యాల నియోజకవర్గం సమీక్ష సమావేశంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కేసీఆర్‌పై విమర్శలు చేసిన రేవంత్ రెడ్డి అంశాన్ని బాల్క సుమన్ ప్రస్తావించారు. ఎన్నో ఏళ్ల పాటు పోరాడి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి రండగా చెప్పడాన్ని తప్పుపట్టారు. రేవంత్ రెడ్డిని చెప్పు తీసుకుని కొడతానంటూ బాల్క సుమన్ హెచ్చరించారు. అసభ్య పదజాలంలో విరుచుకుపడ్డారు. తమకు సంస్కారం అడ్డుగా వస్తోందని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డీ ఖబడ్దార్ అంటూ సవాల్ విసిరారు. తమ ప్రభుత్వం లేకపోయినా సరే.. కేసీఆర్ జోలికి వస్తే తొక్కి పడేస్తాం అంటూ హెచ్చరించారు. రేవంత్ రెడ్డిపై ఘాటు పదజాలంతో విమర్శలు గుప్పించిన బాల్క సుమన్‌పై క్రిమినల్ కేసులు నమోదు అయ్యాయి. రేవంత్ రెడ్డిని దూషించారంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆయనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా బాల్క సుమన్‌పై ఐపీసీలోని 294-బీ, 504, 506 కింద కేసులు పెట్టారు. ఇదే కేసులో తాజాగా ఆయనకు మంచిర్యాల జిల్లా పోలీసులు నోటీసులు ఇచ్చారు. మంచిర్యాలలో ఆయనను కలిసి నోటీసులను అందజేశారు. విచారణకు హాజరు కావాలంటూ ఆదేశించారు. ఈ విషయాన్ని బాల్క సుమన్ వెల్లడించారు. తన అధికారిక ఎక్స్ అకౌంట్‌లో ఈ సమాచారాన్ని పోస్ట్ చేశారు.

ప్రభుత్వం అక్రమంగా తన మీద కేసులను నమోదు చేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎన్నో కేసులను ఎదుర్కొన్నామని, మరోసారి ఉద్యమ బాట పట్టబోతోన్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దాకా పోరాటం చేస్తామని చెప్పారు.

# హరీష్ రావుపై రివేంజ్ తీర్చుకున్న రేవంత్..?





**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** తెలంగాణ బడ్జెట్ సమావేశాలు ఈనెల 8న ప్రారంభమైన సంగతి తెలిసిందే. గవర్నర్ ప్రసంగం తర్వాత బీఏసీ సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకు వింత అనుభవం ఎదురైంది. ఆయన సమావేశం మధ్యలోనే అర్ధాంతరంగా బయటకు వచ్చేశారు. జాబితాలో పేరున్న కేసీఆర్‌కు బదులుగా హరీష్ రావు బీఏసీకి వెళ్లారు. హరీశ్‌రావు బీఏసీ సమావేశానికి రావడంపై శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అభ్యంతరం తెలపడంతో హరీశ్‌రావు మధ్యలోనే బయటికి వచ్చినట్లు తెలిసింది.ఈ ఘటనపై మీడియాతో మాట్లాడిన హరీష్ రావు గతంలో లేని సంప్రదాయాలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తోందని మండిపడ్డారు. జాబితాలో పేర్లు ఉన్న వారు మాత్రమే బీఏసీ సమావేశానికి రావాలని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు అంటున్నారని వ్యాఖ్యానించారు. కడియం శ్రీహరితో పాటు హరీష్ కూడా బీఏసీకి వస్తారని సమావేసానికి ఒకరోజు ముందే స్పీకర్‌కు బీఆర్ఎస్ఎల్పీ లీడర్ కేసీఆర్ తెలియజేశారని చెప్పారు. స్పీకర్ రమ్మన్నారు కాబట్టే వెళ్ళానని.. అధికార సభ్యులు అభ్యంతరం చెప్పటంతో వారి విజ్ఞతకే వదేలిసి మధ్యలోనే బయటకు వచ్చానని.. హరీష్ అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు.

తాజాగా.. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత తన కార్యాలయంలో మీడియాతో ఆయన చిట్ చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా హరీష్ బీఏసీ వ్యవహారంపై మీడియా సీఎంను ప్రశ్నించింది. దానికి సమాధానమిచ్చిన సీఎం రేవంత్.. బీఏసీ సమావేశానికి బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, కడియం శ్రీహరి పేర్లు మాత్రమే ఇచ్చారని చెప్పారు. మరి అలాంటప్పుడు హరీష్ రావు ఎలా హాజరవుతారని ఎదురు ప్రశ్నించారు.

ఈ సందర్భంగా 2014 నాటి ఘటనను రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. టీడీపీ తరఫున బీఏసీలో పాల్గొనడానికి అప్పటి సభ్యుడు ఎర్రబెల్లి దయాకర్ రావు, తన పేరును పార్టీ అధ్యక్షుడు బీఏసీకి పంపించారన్నారు. లోపలికి వెళ్లి కూర్చున్న తర్వాత.. 'ఒకరిని అనుమతిస్తాం.. మరొకరిని అనుమతించం.. లేదంటే ఇంకో పేరు ఇస్తే అనుమతిస్తాం' అని చెప్పి ఇదే హరీష్ రావు మంత్రిగా అక్కడ కూర్చొని తనను బీఏసీ నుంచి బయటకు పంపించారని చెప్పారు. అయినా.. బీఏసీ సమావేశానికి ఎవరిని అనుమతించాలనేది పూర్తిగా స్పీకర్ నిర్ణయం అని రేవంత్ చెప్పారు. సీఎం రేవంత్ పదేళ్ల నాటి విషయాన్ని గుర్తు చేయటంతో అప్పటి అవమానానికి ఇప్పుడు రివేంజ్ తీర్చుకున్నారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# సామాన్యుడికి సైతం రెవెన్యూ సేవలు అందేలా తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం



**తెలంగాణ వీణ , హైదరాబాద్ :** గత ప్రభుత్వంలో కొందరికే పరిమితమైన రెవెన్యూ సేవలను గ్రామస్థాయి వరకు అందించడానికి తమ ప్రభుత్వం విస్తృతమైన చర్యలు చేపట్టిందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలు అందలేదని ఫలితంగా పేదలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎదురైన పరిస్థితి రాకుండా ఉండేలా రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసే దిశగా ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

### ధరణిని తీసుకొచ్చి భూములు కొల్లగొట్టిన బీఆర్ఎస్!

భూముల డిజిటలైజేషన్ పేరుతో ధరణిని తీసుకొచ్చి పేదలు, ప్రభుత్వ భూములను కొల్లగొట్టారని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే ధరణిపై ఒక కమిటీని నియమించామని, ఆ కమిటీ తమ నివేదికను త్వరలో అందిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పుడు ఆ దిశగా మరో అడుగు ముందుకు వేశాము. గ్రామంలో రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి గ్రామ రెవెన్యూ సహాయకులను నియమించాలన్న ఆలోచన చేస్తున్నామని ఇందుకు సంబంధించి ఒక కమిటీని నియమించామని తెలిపారు. ఈ కమిటీలో ప్రిన్సిపాల్ సెక్రటరీ, రెవెన్యూ, స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఫైనాన్స్, సెక్రటరీ, జనరల్ అడ్మినిస్ట్రేషన్ (సర్వీసెస్), డిస్ట్రిక్ కలెక్టర్, రంగారెడ్డి, సెక్రటరీ, సీసీఎల్ఎ, నెంబర్ కన్వీనర్‌గా ఉంటారని ఇందుకు సంబంధించిన జీవోను విడుదల చేశామని తెలిపారు. ఈ కమిటీ వీలైనంత త్వరగా తమ నివేదికను అందిస్తుందన్నారు. ధరణి పేరుతో తమ ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించిందన్నారు. రెవెన్యూ సేవలను ప్రజలకు ఉపయోగపడేలా సంస్కరణలను తీసుకొస్తున్నామని.. సామాన్యుడికి సైతం రెవెన్యూ సేవలను అందించడానికి తమ ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు.

### వీఆర్ఏల అంశంపై అధ్యయనానికి ఐదుగురు సభ్యులతో కమిటీ..

వీఆర్ఏలకు సంబంధించిన అంశాలపై అధ్యయనం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి లేదా ఆయన నియమించిన అధికారి, జీఏడీ కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సభ్యులుగా.. సీసీఎస్ఏ కార్యదర్శి కమిటీ కన్వీనర్ గా ఉంటారు. వీఆర్ఎల అంశంపై వీలైనంత త్వరగా సిఫార్సులు ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. వీఆర్ఎ వ్యవస్థ పునరుద్ధరణ, ఇతర విభాగాల్లో సర్వీసుల పునరుద్దరణ, చట్ట పరిమితి, న్యాయ వివాదాలు తదితర అంశాలను ఈ కమిటీ పరిశీలించనుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు.

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..


# ఆంధ్రప్రదేశ్



# హాట్ సీటుగా మారిన విశాఖ పార్లమెంట్ స్థానం.

**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :** విశాఖ పార్లమెంట్ స్థానం ఏపీలోని అన్ని రాజకీయ పార్టీలకు హాట్ సీటుగా మారింది. రాష్ట్రంలో అతిపెద్ద నగరంగాఉన్న విశాఖ నుంచి పోటీ చేయటానికి రాజకీయ నేతలు పోటీ పడుతున్నారు. విశాఖ ఎంపీ స్థానం గెలుపు పార్టీలకుకూడా ప్రతిష్టాత్మకంగా మారింది. ప్రధాన పార్టీలైన వైసీపీ, టీడీపీలు ఈ స్థానంలో చావోరేవో తేల్చుకునేలా వార్ కు సిద్ధమవుతుండగా.. మరికొందరు నేతలుకూడా ఇక్కడి నుంచే పోటీకి సిద్ధమవుతున్నారు. అధికార పార్టీ వైసీపీ ఇప్పటికే ఈ స్థానం నుంచి ఎంపీ అభ్యర్థిని ప్రకటించింది. విజయనగరంకు చెందిన మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి విశాఖ ఎంపీ బరిలోకి దిగుతున్నారు. గతంలో బొబ్బిలి ఎంపీగా బొత్స ఝాన్సీ ఎన్నికయ్యారు. అయితే, ఈసారి విశాఖలో ఆమె అడుగు పెడుతున్నారు. బొత్స సత్యనారాయణకుకూడా విశాఖలో పెద్ద ఎత్తున వ్యాపారాలు ఉన్నాయి. వైసీపీకి కూడా విశాఖ ఎంపీ స్థానం కీలకం కావడంతో అనూహ్యంగా స్థానికురాలైన బీసీ మహిళలను ప్రకటించింది.రాష్ట్రంలో ఇటీవల మారుతున్న సమీకరణాలతో టీడీపీతో బీజేపీ పొత్తు కుదిరితే కమలం పార్టీకే విశాఖ ఎంపీ సీటు కేటాయిస్తారనే ప్రచారం జరుగుతుంది. ఇక్కడ టీడీపీ, జనసేనకు బలమైన ఓటు బ్యాంకు ఉంది. దీంతో విశాఖ నుంచి పోటీ చేయడానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి సిద్ధమవుతున్నట్లు సంకేతాలిస్తున్నారు. గతంలో విశాఖ ఎంపీగా, కేంద్ర మంత్రిగా పనిచేసి ఉండటంతో ఇక్కడి నుంచి మరోసారి బరిలోకి దిగాలని పురంధేశ్వరి ఆలోచిస్తున్నట్లు సమాచారం. బీజేపీ నేత జీవీఎల్ నర్సింహారావు విశాఖ సీటు తనదే అంటూ ప్రచారం చేస్తున్నారు.. ఇటీవల సంక్రాంతి సంబరాలు పేరుతో పెద్ద కార్యక్రమాన్నికూడా నిర్వహించారు. రిపబ్లిక్ వేడుకలతో జనాన్ని ఆకర్షించే ప్రయత్నం చేశారు. మరో బీజేపీ నేత సీఎం రమేష్ కూడా విశాఖ ఎంపీ స్థానంపై కన్నేశారని సమాచారం. త్వరలో రాజ్యసభ పదవీకాలం ముగుస్తుండటంతో సీఎం రమేష్ విశాఖ స్థానం నుంచి బరిలోకి దిగాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.పొత్తులో భాగంగా విశాఖ పార్లమెంట్ నుంచి టీడీపీ అభ్యర్థిని ప్రకటిస్తే.. గీతం విద్యాసంస్థల అధినేత శ్రీభరత్ రంగంలోకి దిగాలని ఎప్పటినుంచో సన్నాహాలు చేసుకుంటున్నారు. మరోవైపు ప్రజాశాంతి పార్టీ లీడర్ కేఏ పాల్ కూడా విశాఖ పార్లమెంట్ స్థానంపై కన్నేశారు. ఇటీవలే కొత్త పార్టీ ప్రారంభించిన జేడీ లక్ష్మీనారాయణ కూడా జై భారత్ పార్టీ తరపున విశాఖ ఎంపీగా పోటీచేయాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. గతంలో జనసేన తరపున విశాఖ ఎంపీగా పోటీ చేసి జేడీ లక్ష్మీనారాయణ ఓడిపోయారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థిపై ఇంకా ఎలాంటి స్పష్టత లేదు. ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా విశాఖ ఎంపీ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా విశాఖలో ఓటు బ్యాంక్ ఉండటంతో బలమైన వ్యక్తిని బరిలోకి దింపాలని కాంగ్రెస్ భావిస్తోంది.




# వైసీపీ పని ఫినిష్ అయినట్లే



**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :** చంద్రబాబు ఢిల్లీ వెళ్లి రాగానే జగన్ మళ్లీ కేంద్ర ప్రభుత్వం వద్దకు పరుగులు తీశారని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. ఎందుకంత భయమని ఆయన ప్రశ్నించారు. టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి రావడం ఖాయమయిపోయిందన్న బుద్దా వెంకన్న వైసీపీ ఓటమి కోసం ఎదురు చూడటం తప్ప మరేమీ చేయలేదన్నారు.

**పీవీకి భారత రత్న వస్తే....**

కనీసం ఢిల్లీలో పీవీ నరసింహారావుకు భారత రత్న వస్తే స్పందించాల్సిన గుణం కూడా జగన్ కు లేదన్నారు. మీడియా వాళ్లు అడిగినా విజయసాయిరెడ్డి స్పందిస్తారని చెప్పి వెళ్లడం పీవీని అవమానించడమేనని ఆయన అన్నారు. వైసీపీ పని ఫినిష్ అయిపోయిందన్న బుద్దా వెంకన్న ప్రజలు కూడా టీడీపీ, జనసేన కూటమిని గెలిపించేందుకు సిద్దమయ్యారన్నారు. ఏం ప్రయత్నాలు చేసినా ఇక కుదిరే పని కాదని చెప్పారు.

# తిరుమల భక్తులు అలర్ట్..

**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :** తిరుమల శ్రీవారి దర్శనం కోసం విచక్షణ కోటాలో కేటాయించిన బ్రేక్ దర్శనం టిక్కెట్లను పొందుతున్న భక్తుల సౌకర్యార్థం TTD ఇటీవల SMS చెల్లింపు విధానాన్ని ప్రవేశపెట్టింది. ఫిబ్రవరి 1 నుంచి ఈ విధానం అమల్లోకి రానుంది. ఈ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం ఓ ప్రకటన విడుదల చేసింది. కొత్త విధానంలో, చెల్లింపు లింక్ SMS ద్వారా సెల్ ఫోన్ లకు పంపనున్నారు. భక్తులు ఆ లింక్‌పై క్లిక్ చేసి UPI లేదా క్రెడిట్ కార్డ్ లేదా డెబిట్ కార్డ్ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు, MBC-34 కౌంటర్‌కు వెళ్లకుండా బ్రేక్ దర్శన్ టిక్కెట్‌ల ప్రింటవుట్ తీసుకోవచ్చు. ఇప్పటికే CROలో లక్కీడిప్ ఆఫ్‌లైన్ ద్వారా సంపాదించిన సేవాటికెట్లను పొందుతున్న భక్తుల కోసం ఈ విధానం అమలుకానుంది.



# ఏపీ కాంగ్రెస్‌లో నయా జోష్..



**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్‌లో నయా జోష్ కనిపిసోంది. ఏపీలో కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు నేతలు క్యూ కడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీలో టికెట్ గిరాకీ. సీట్లు ఓట్ల సంగతి ఎలా వున్నా అప్లికేషన్లు వెయ్యి మార్క్ చేరువయ్యాయి. ఆశావహుల సంఖ్య పెరగడంతో దరఖాస్తు గడువును ఫిబ్రవరి 29 వరకు గడువును పెంచింది ఏపీ కాంగ్రెస్.ఆంధ్రప్రదేశ్ రాజకీయ ముఖచిత్రంలో కాంగ్రెస్ అనే పార్టీ అసలు వుందా? లేదా? అన్నట్టుగా ఉండే ఇన్నాళ్లు పరిస్థితి. అలాంటిది ఇప్పుడు ఏపీ కాంగ్రెస్‌లో నయా జోష్ కనిపిస్తోంది. మేమూ ఉన్నామూ రేస్‌లో అని పదేళ్ల తర్వాత చెయ్యేత్తి చెప్పే స్తున్నారు ఏపీ కాంగీయులు. గత రెండు పర్యాయాలు ఎన్నికల ప్రచార సామాగ్రి తీసుకెళ్లడానికి కూడా ఎవరూ ముందుకు రాలేదు. కానీ ఇప్పుడు సీన్ ఛేంజ్. మిగతా పార్టీల్లా కాంగ్రెస్ తోటలోనూ టికెట్ల కోసం పోటీ ఊటలా పెరుగుతోంది.. అవును, ఏపీలో కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు నేతలు క్యూ కడుతున్నారు.. ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ల కోసం పెద్దఎత్తున దరఖాస్తులు చేసుకుంటున్నారు ఆశావహులు. ఊహించనిదానికంటే ఎక్కువగా అప్లికేషన్లు వచ్చిపడుతున్నాయ్. ఇప్పటివరకు దాదాపు 9వందల అప్లికేషన్లు వచ్చాయ్. 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 793మంది... 25 పార్లమెంట్ నియోజకవరాలకు 105మంది అప్లయ్ చేసుకున్నారు. ఇంకా దరఖాస్తులు వెల్లువలా వస్తూనే ఉన్నాయ్. చెయ్యి గుర్తుపై పోటీ చేయాలనే ఉత్సాహంతో దరఖాస్తుల కౌంట్ ...వెయ్యి మార్క్‌ను టచ్ చేసిందట. టికెట్ కావాలా నాయనా... అని రిక్వెస్ట్ చేయాల్సిన అవసరం లేకుండా అప్లికేషన్‌లు రావడంతో చాన్నాళ్ల తరువాత ఒకింత కళ వచ్చింది. ఇది ఎవరికి కలవరమో ? ఎవరి కల...వరమో ! ఏదైతేనేమ్... ఆశావహుల సంఖ్య పెరగడంతో దరఖాస్తుల గడువును ఈ నెల 29 వరకు పొడిగించింది ఏపీ కాంగ్రెస్.

# విశాఖకు అరుదైన అవకాశం..

**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :**భారత్‌ను 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలని లక్ష్యంగా పెట్టుకున్న కేంద్ర ప్రభుత్వం.. అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ క్రమంలో దేశంలోని తొలిదశలో నాలుగు నగరాలను ఆర్థిక పరివర్తన కోసం ఎంపిక చేసింది నీతీ ఆయోగ్. ఇందులో విశాఖపట్నం నగరానికి చోటుదక్కించుకుంది. విశాఖతో పాటు దేశ ఆర్థిక రాజధాని ముంబయి సూరత్, వారాణాసీలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ నగరాలకు ఆర్థిక ప్రణాళికను రూపొందించిన నీతి ఆయోగ్.. మరో 20-25 నగరాలకూ ఆర్థిక ప్రణాళికను రూపొందించాలని భావిస్తోంది.ఈ మేరకు నీతీ ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం శనివారం ఓ కార్యక్రమంలో ఈ విషయాన్ని వెల్లడించారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు దోహదపడేలా ఈ నాలుగు నగరాల ఆర్థిక పరివర్తన కోసం ఒక ప్రణాళికను రూపొందించిందని ఆయన తెలిపారు. ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రంగా ఉన్న మరో 20-25 నగరాలకు కూడా ఈ ప్రణాళికను రూపొందించాలని భావిస్తున్నట్టు చెప్పారు. అలాగే, 2047 నాటికి భారత్‌ను 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే విజన్ డాక్యుమెంట్‌నూ నీతీ ఆయోగ్ రూపొందిస్తోందని వివరించారు.

ఆ విజన్ డాక్యుమెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేస్తారని పేర్కొన్నారు. 'మేం నగరాల అర్బన్ ప్రణాళికలను మాత్రమే సిద్ధం చేసేవాళ్లం.. ఆర్థిక ప్రణాళికలను కాదు. విశాఖ, ముంబయి, సూరత్, వారాణాసి ఆర్థిక పరివర్తన కోసం ఆ నగరాల ఆర్థిక ప్రణాళికనూ రూపొందించాం.. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం డిసెంబరు 11న యువత నుంచి అభిప్రాయాలు కోరింది.. ఇప్పటి వరకు యువత నుంచి 10 లక్షలకుపైగా వివరణాత్మక సూచనలు మాకు వచ్చాయి.. కృత్రిమ మేధను ఉపయోగించి వాటన్నింటినీ ప్రాసెసింగ్ చేస్తున్నాం' అని బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.ఈ కార్యక్రమాన్ని యూనివర్సిటీలు, విద్యా సంస్థల సహకారంతో రూపొందించామని తెలిపారు. వికసిత్ భారత్ 2047 కోసం గతేడాది 10 రంగాలను ఏకీకృతం చేసే పనిని నీతి-ఆయోగ్‌కు అప్పగించారు. ఇందులో ఆర్థికవృద్ధి, సామాజిక పురోగతి, పర్యావరణ పరిరక్షణ సహా అభివృద్ధి వివిధ అంశాలు ఉన్నాయి.




# ఈ నెల 14 నుంచి ఉభయ గోదావరి జిల్లాల్లో పవన్ పర్యటన



**తెలంగాణ వీణ , ఏపీ బ్యూరో :**జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఉభయగోదావరి జిల్లాల పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 14 నుంచి 17వ తేదీ వరకూ పవన్ కళ్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటన కోసం జనసేన నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలిరోజు భీమవరంలో వివిధ సమావేశాల్లో పవన్ పాల్గొననున్నారు. తదుపరి అమలాపురం, కాకినాడ, రాజమండ్రిలలో సమావేశాలు ఉంటాయి. ఈ పర్యటనలలో భాగంగా పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక నేతలతో పవన్‌కళ్యాణ్ భేటీ కానున్నారు. ఈ క్రమంలోని టీడీపీ నేతలతో కూడా పవన్ కళ్యాణ్ సమావేశం కానున్నారు. నియోజకవర్గాల స్థాయిలో ఇరుపార్టీల నాయకులు శ్రేణుల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పాటు, పొత్తు ఫలితాల ఫలాల లక్ష్యంగా భేటీలు జరగనున్నాయి.పవన్‌కళ్యాణ్ పర్యటనలు మూడు దశలుగా నిర్వహించాలని జనసేన నిర్ణయించింది. తొలి దశలో ముఖ్య నాయకులతో సమావేశాలు ఉండనున్నాయి. రెండో సారి పర్యటనలో పార్టీ స్థానిక కమిటీల నాయకులు కార్యకర్తలు, వీర మహిళల సమావేశాలలో పాల్గొననున్నారు. మూడో దశలో ఎన్నికల ప్రచారం చేపడతారు, ఎన్నికల ప్రచారం చేపట్టే నాటికి పవన్ మూడు సార్లు ఆయా ప్రాంతాలకు వెళ్లే విధంగా పర్యటనల షెడ్యూల్ సిద్ధమవుతోంది. ఉభయగోదావరి జిల్లాల పర్యటన అనంతరం ఇతర ప్రాంతాలకు సంబంధించిన పర్యటనలను ఖరారు చేసేందుకు జనసేన ప్రచార కమిటీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.

## శ్రీరామ నవమికి ముస్తాబవుతున్న అయోధ్య!



**తెలంగాణ వీణ , జనరల్ :** అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్ఠాపన పూర్తయినప్పటి నుంచి రామనగరికి భక్తులు పోటెత్తున్నారు. ప్రతిరోజూ ఒకటిన్నర నుంచి రెండు లక్షల మంది భక్తులు బాలరాముణ్ణి దర్శించుకుంటున్నారు. గడచిన 18 రోజుల్లో దాదాపు 40 లక్షల మంది భక్తులు రామ్‌లల్లాను దర్శించుకుని పూజలు చేశారు. భక్తుల రద్దీ నిరంతరం కొనసాగుతోంది. రాబోయే శ్రీరామ నవమి సందర్భంగా కోటి మంది భక్తులు అయోధ్యకు రావచ్చనే అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయ అధికారులు ఇప్పటికే ఈ ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభించారు. తొమ్మిది రోజుల పాటు శ్రీరామ నవమి ఉత్సవాలు జరగనున్నాయి. చైత్ర మాసంలోని శుక్ల పక్షం తొమ్మిదవ రోజున శ్రీరాముని జన్మదినోత్సవం జరగనుంది. ఈసారి ఏప్రిల్ 17న శ్రీరామ నవమి జరగనుంది. చైత్ర నవరాత్రుల ప్రారంభంతో ఉత్సవాలు మొదలు కానున్నాయి. తొమ్మిది రోజుల పాటు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రామజన్మభూమి గేట్ నంబర్ మూడు నుంచి కూడా భక్తులను అనుమతించాలని అధికారులు నిర్ణయించారు. ఈ మార్గంలోని 40 అడుగుల వెడల్పు రోడ్డు నిర్మాణం పూర్తయింది. గతంలో ఈ మార్గాన్ని వీఐపీల రాకపోకలకు ఉపయోగించేవారు. దీంతో పాటు ఆలయ సముదాయానికి ఉత్తర దిశలో కొత్త రోడ్డును కూడా నిర్మిస్తున్నారు. రామజన్మభూమి మార్గాన్ని రైల్వే స్టేషన్‌కు అనుసంధానించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## యాదాద్రి కొండపైకి ఆటోలను అనుమతించిన ప్రభుత్వం



**తెలంగాణ వీణ , జనరల్ :** ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు యాదాద్రి కొండపైకి ఆదివారం ఆటోలను అనుమతించారు. ఇందుకోసం మొదటి ఘాట్ రోడ్ సిద్ధం చేశారు. రెండేళ్ల తర్వాత ఆటోలను కొండపైకి అనుమతించడంతో ఆటో కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. ఆలయం ఉద్ఘటం తర్వాత సుమారు 257 మంది కార్మికులు జీవన ఉపాధి కోల్పోయారు.గత ప్రభుత్వంలో కొండపైకి ఆటోలో అనుమతించాలని ఆటో కార్మికులు సుదీర్ఘ కాలం ఆందోళన చేశారు. డిసెంబర్లో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కొండపైకి ఆటోలను అనుమతిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రాంగానే ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య కార్మికుల సమస్యలు సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించగా సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, డిసిపి, ఆలయ ఈవో ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్వామివారి పాదాల వద్ద పూజలు చేసి జెండా ఊపి ప్రారంభించారు.

పోలీస్ నిబంధనలు పాటిస్తూ కొండపైకి ఆటోలు కార్మికులు నడిపించాలి: ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

ప్రతిరోజు 100 ఆటోలను సీరియల్ నెంబర్ ప్రకారం కొండపైకి ఆటోలను అనుమతిస్తామని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు భక్తుల వద్ద డబ్బులు తీసుకోవాలని పోలీస్ సూచనలతో ఆటోలు నడపాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.
కొండపైకి ప్రభుత్వం సూచించిన పద్ధతి ప్రకారం భక్తులను ఇబ్బందులు గురి చేయకుండా పోలీస్ నిబంధన ప్రకారం ఆటోలను నడపాలని ఆలయ ఈవో రామచంద్రరావు తెలిపారు.

**ఆనందంలో కార్మికులు..**

ప్రధాన ఆలయం ఉద్ఘటన తర్వాత నుండి గత ప్రభుత్వం కొండపైకి ఆటోలను నిషేధించింది. అప్పటినుండి మేము జీవనో ఉపాధి కోల్పోయాము అనేక ఆర్థిక ఇబ్బందులకు ఎదుర్కొన్నాము. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నెరవేర్చడంతో కొండపైకి ఆటోలు అనుమతించడం చాలా సంతోషంగా ఉందని, ప్రభుత్వానికి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి ప్రత్యేక ధన్యవాదాలు ఆటో కార్మికులు తెలుపుతున్నారు.

## మూడు నెలలు ఇక పెళ్లిళ్లే పెళ్లిళ్లు..



**తెలంగాణ వీణ , జనరల్ :** ఏడడుగులు నడిచే శుభ ఘడియ కోసం ఎదురుచూస్తున్న వారికి ఇది శుభవార్తే. నిన్నటి నుంచి మాఘమాసం ప్రారంభం కాగా నేటి నుంచి ఏప్రిల్ 28 వరకు పెళ్లి ముహూర్తాలు ఉండడంతో తెలుగు రాష్ట్రాల్లో హడావుడి మొదలైంది. ఇప్పటికే ముహూర్తాలు పెట్టుకున్న వారు షాపింగ్‌లతో బిజీబిజీగా గడుపుతున్నారు.పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో అనుబంధ రంగాలు కూడా బిజీగా మారిపోయాయి. వస్త్ర, నగల దుకాణాలతోపాటు ఫంక్షన్ హాళ్లు, రిసార్టులు, కల్యాణ మండపాలు, అద్దె వాహనాలకు అప్పుడే బుకింగ్‌లు మొదలయ్యాయి. ఫంక్షన్ హాళ్లు దొరక్కపోవడంతో ఒకే వేదికపై ఒకదాని తర్వాత ఒకటిగా రెండు మూడు పెళ్లిళ్లకు కూడా బుక్ అవుతున్నాయి. ఈ మూడు నెలల్లో ఒక్క హైదరాబాద్‌లోనే దాదాపు 13 వేల పెళ్లిళ్లు జరగనున్నాయి.

## వైసీపీ నుంచి చాలా మంది పెద్ద నేతలు టీడీపీలో చేరేందుకు సిద్ధం



**తెలంగాణ వీణ , జనరల్ :** నెల్లూరు జిల్లాలో వైసీపీ ఖాళీ అవుతోంది. నేతలే కాదు.. వైసీపీ నుంచి టీడీపీలోకి నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరుతున్నారు. నెల్లూరులో ఒకే సారి వైసీపీని వీడి వందలాది మంది నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఇవాళ సాయంత్రం వందలాది మంది టీడీపీలో చేరేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్ రాకముందే టీడీపీలోకి భారీ సంఖ్యలో చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో చేరికలు ఊహించలేరన్నారు. వైసీపీ నుంచి చాలా మంది పెద్ద నేతలు టీడీపీలో చేరేందుకు సిద్దంగా ఉన్నారని.. వారంతా ముహుర్తాలు చూసుకుంటున్నారన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కోటంరెడ్డి పేర్కొన్నారు.

## రైతుల ఆందోళనను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోంది



**తెలంగాణ వీణ , జనరల్ :** ఫిబ్రవరి 14వ తేదీన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జన్మదినమని మాజీ ఎంపీ వి హనుమంతరావు తెలిపారు. దామోదర సంజీవయ్య ట్రస్ట్ చైర్మన్‌గా సంజీవయ్య జన్మదిన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నానన్నారు. 13వ తేదీన రైతులు ఢిల్లీలో ఆందోళన నిర్వహిస్తున్నారన్నారు. ఆందోళన రెండు రోజుల ముందే ఢిల్లీలోకి రైతులు రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారని వీహెచ్ అన్నారు. రైతులకు ఎన్నో చేశానంటూ ప్రధాని మోదీ గొప్పలు చెబుతున్నారన్నారు.

రైతుల ఆందోళనను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోందని వీహెచ్ అన్నారు. అన్నదాతల నోట్లో మోదీ మట్టి కొడుతున్నారన్నారు. రైతులను ఢిల్లీలోకి రాకుండా అడ్డుకునే అంశాలను ఖండిస్తున్నానని వీహెచ్ అన్నారు. రైతులకు మాట్లాడే హక్కు లేకుండా మోదీ చేస్తున్నారన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భారతదేశ వ్యాప్తంగా బీజేపీకి వ్యతిరేకంగా రైతులు ఓట్లు వేస్తారన్నారు. సెక్యులర్ గా ప్రజల సమస్యలు తెలుసుకుని పార్టీలకు ఓటు వేయాలన్నారు. రాహుల్ గాంధీ గ్రామ గ్రామాన తిరిగి న్యాయ యాత్ర చేస్తున్నారని అలాంటి ప్రభుత్వం వస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని వీహెచ్ తెలిపారు..

## కేంద్రం కీలక నిర్ణయం.. 1.4 లక్షల మొబైల్ నంబర్లు బ్లాక్..



**తెలంగాణ వీణ , జనరల్ :** మధ్య కాలంలో మోసాలు పెరిగిపోతున్నాయి. మొబైల్‌ల ద్వారా కాల్స్ చేస్తూ అమాయకులను మోసగిస్తున్నారు. ఒకరి పేరుపై ఎన్నో సిమ్ కార్డులను తీసుకుని మోసాలకు పాల్పడుతున్న ఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రం ఇలాంటి వాటిపై నిఘా పెట్టింది. డిజిటల్ మోసాలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు 1.4 లక్షల మొబైల్ నంబర్లను బ్లాక్ చేసింది. అధికారిక నివేదికలు విడుదల ప్రకారం ఈ మొబైల్ నంబర్లు ఆర్థిక మోసంతో ముడిపడి ఉన్నాయి. ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్రటరీ వివేక్ జోషి అధ్యక్షతన శుక్రవారం ఆర్థిక సేవల రంగంలో సైబర్ భద్రతపై సమావేశం జరిగింది. ఇది అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్ (API) ఇంటిగ్రేషన్ ద్వారా సివిల్ ఫైనాన్షియల్ సైబర్, సైబర్ ఫ్రాడ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (CFCFRMS) ప్లాట్‌ఫారమ్‌పై బ్యాంకులు, ఆర్థిక సంస్థల ఆన్‌బోర్డింగ్‌తో సహా వివిధ సమస్యలను చర్చించింది.CFCFRMS ప్లాట్‌ఫారమ్ నేషనల్ సైబర్ క్రైమ్ ఇన్ఫర్మేషన్ పోర్టల్ (NCRP)తో అనుసంధానించబడుతుంది. దీనివల్ల పోలీసులు, బ్యాంకులు, ఆర్థిక సంస్థల మధ్య మెరుగైన సమన్వయం సాధ్యమవుతుంది. మల్టిపుల్ ఎస్ఎంఎస్‌లు పంపుతున్న 35 లక్షల ప్రైమరీ యూనిట్‌లను టెలికమ్యూనికేషన్స్ విభాగం విశ్లేషించిందని ప్రకటన పేర్కొంది. వీటిలో హానికరమైన SMS పంపిన 19,776 సంస్థలు బ్లాక్ లిస్ట్ చేసింది. ఈ విషయంలో 500 మందికి పైగా అరెస్టులు చేశారు. అలాగే సుమారు 3.08 లక్షల సిమ్‌లు బ్లాక్ చేసింది కేంద్రం. దేశంలో సైబర్ మోసాల కేసులు వేగంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా సైబర్ నేరగాళ్లు మొబైల్ ఫోన్‌ల ద్వారా ప్రజలను మోసం చేస్తున్నారని గుర్తించింది.

**సైబర్ మోసాన్ని ఎలా నివారించాలి ?**

సైబర్ మోసాలను నివారించడానికి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి. SMS, ఇమెయిల్‌లోని ఏదైనా తెలియని లింక్‌పై ఎప్పుడూ క్లిక్ చేయవద్దు. మీ బ్యాంక్ ఖాతాతో అనుబంధించబడిన రహస్య సమాచారాన్ని ఎవ్వరికి అందించవద్దు. అనుమానాస్పద కాల్‌లు, సందేశాలు లేదా మెయిల్‌లకు సమాధానం ఇవ్వవద్దు. వాటిని వెంటనే బ్లాక్ చేయండి. అయితే ఇటీవల కాలంలో బ్యాంకు ఖాతాదారుల విషయంలో ఎన్నో మోసాలు జరుగుతున్నాయి. ఇలాంటి మోసాల నుంచి రక్షించుకోవడానికి వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని బ్యాంకులు పదేపదే హెచ్చరిస్తున్నాయి. అలాగే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా ఎప్పటికప్పుడు బ్యాంకు కస్టమర్లను అప్రతమతం చేస్తూ హెచ్చరికలు జారీ చేస్తోంది. వినియోగదారులకు వివిధ ఆఫర్లు, బ్యాంకు ఏటీఎం బ్లాక్ అవుతుందనో, లేక కేవైసీ పేరుతో ఇలా రకరకాల లింక్స్‌లను పంపిస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. వినియోగదారులు వాటిని నమ్మి ఆ లింక్‌లపై క్లిక్ చేయగానే వారి వ్యక్తిగత వివరాలతో పాటు బ్యాంకుకు సంబంధించిన వివరాలు చేరిపోతున్నాయి.

## వాహనదారులకు గుడ్ న్యూస్... ఫాస్టాగ్స్ ఉండవు.. కేంద్రం కీలక నిర్ణయం..

**తెలంగాణ వీణ , జనరల్ :** గతంలో టోల్ ప్లాజాల దగ్గర వాహనదారులు మాన్యువల్‌గా టోల్ ఛార్జీలు చెల్లించేవారు. తర్వాత ఆటోమెటిక్‌గా టోల్ ఛార్జీలు వసూలు చేసే ఫాస్టాగ్‌ను ప్రవేశపెట్టారు.ఇప్పుడు దీని స్థానంలో కేంద్రం కొత్తగా జీపీఎస్ ఆధారిత టోల్ కలెక్షన్ సిస్టమ్‌ను తీసుకొస్తోంది. ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్‌ను వాహనదారులు రీఛార్జ్ చేయాలి, తగినంత క్యాష్ బ్యాలెన్స్ ఉండాలి. ప్రతిసారీ ఇలాంటి తలనొప్పులు లేకుండా, ఫాస్టాగ్‌ల నుంచి GPS ఆధారిత టోల్ సిస్టమ్‌కి మారాలని భారత ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల హైవే ప్రయాణం మరింత వేగంగా, సాఫీగా మారనుంది. ఫాస్టాగ్‌లు అనేవి ఎలక్ట్రానిక్ ట్యాగ్స్. వీటితో టోల్ ప్లాజాల వద్ద ఆగకుండా వాహనదారులు టోల్ ఛార్జీలు చెల్లించవచ్చు. ట్రాఫిక్ రద్దీ, వేచి ఉండే సమయాన్ని తగ్గించడానికి 2016లో వీటిని ప్రవేశపెట్టారు. అయితే ఇప్పటికీ లో-బ్యాలెన్స్ అలర్ట్స్, సాంకేతిక లోపాలు వంటి కొన్ని సమస్యలను వాహనదారులు ఎదుర్కొంటున్నారు. వీటికి పరిష్కారంగా GPS ఆధారిత టోల్ సిస్టమ్ తీసుకురావాలని ఇండియన్ గవర్నమెంట్ ప్లాన్ చేస్తోంది.




**ఎన్నో ప్రత్యేకతలు**

GPS ఆధారిత టోల్ సిస్టమ్ అనేది ఒక కొత్త టెక్నాలజీ. ప్రస్తుతం దీనిని ముంబైలోని అటల్ సేతు వంటి కొన్ని రహదారులపై పరీక్షిస్తున్నారు. ప్రత్యేక కెమెరాలతో కదిలే వాహనాల నంబర్ ప్లేట్లను స్కాన్ చేయడం ద్వారా ఇది పనిచేస్తుంది. ఆ కెమెరాలు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ANPR) టెక్నాలజీతో వర్క్ అవుతాయి. ఈ సిస్టమ్‌లో వెహికిల్ రిజిస్ట్రేషన్‌కు లింక్ అయిన బ్యాంక్ అకౌంట్ నుంచి టోల్ అమౌంట్ డెబిట్ అవుతుంది. GPS-ఆధారిత టోల్ సిస్టమ్ ఫాస్టాగ్‌ల కంటే అనేక ప్రయోజనాలు ఆఫర్ చేస్తుంది. అవేంటంటే..

**బెనిఫిట్స్ ఇవే..**

జీపీఎస్ టోల్ కలెక్షన్ సిస్టమ్ అందుబాటులోకి వస్తే, టోల్ ప్లాజాల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించాల్సిన లేదా ఆపాల్సిన అవసరం రాదు. దీనివల్ల ప్రయాణ సమయాన్ని ఆదా చేసుకోవచ్చు. ఇది ఫాస్టాగ్స్‌ను రీఛార్జ్ చేయడం లేదా తగినంత బ్యాలెన్స్ గురించి ఆందోళన చెందడం వంటి ఇబ్బందులను తొలగిస్తుంది. దీనివల్ల యూజర్ ఎక్స్‌పీరియన్స్ మెరుగుపడుతుంది. ఎలాంటి అంతరాయం లేకుండా వాహనాలు కంటిన్యూగా డ్రైవ్ చేసుకుంటూ వెళ్లిపోవచ్చు. దీంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురుకావు.

**ఫాస్టాగ్స్ ఉంటాయా?**

GPS ఆధారిత టోల్ సిస్టమ్ ఫాస్టాగ్స్‌ను పూర్తిగా భర్తీ చేసే అవకాశం లేదు. ప్రధాన రహదారులతో ప్రారంభించి క్రమంగా అన్ని చోట్లా దీనిని అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే ఇది వచ్చినంత మాత్రాన ఫాస్టాగ్‌లు నిరుపయోగంగా మారవు. వీటిని చిన్న రహదారులపై లేదా బ్యాకప్ ఆప్షన్‌గా భవిష్యత్తులో కూడా ఉపయోగించవచ్చు.

**త్వరలో ప్రారంభం**

2024, ఏప్రిల్ ప్రారంభంలో GPS ఆధారిత టోల్ సిస్టమ్‌ను దేశవ్యాప్తంగా ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పైలట్ ప్రాజెక్ట్‌ల విజయం, డేటా ప్రైవసీ వంటి ఏవైనా సమస్యలను పరిష్కరించాక ఈ సిస్టమ్‌ను వెంటనే అమల్లోకి తీసుకురావచ్చు. మొత్తం మీద GPS ఆధారిత టోల్ సిస్టమ్ భారతదేశంలో హైవే ప్రయాణ అనుభవాన్ని పూర్తిగా మార్చగలదు. టోల్ బూత్‌లను తొలగించడం, మరింత సమర్థవంతమైన వ్యవస్థను అందిస్తూ, ఇది దేశవ్యాప్తంగా కోట్ల మంది ప్రయాణికులు, సరకు రవాణాదారులకు ప్రయాణ సమయాన్ని, సౌకర్యాన్ని మెరుగుపరుస్తుంది.




# మురళీమోహన్ లాంటి కొందరికే అది సాధ్యం


**తెలంగాణ వీణ , సినిమా :** 50 ఏళ్ల సినీ ప్రస్థానం మురళీమోహన్ ఘనత అని, అది కొందరి వ్యక్తులకే సాధ్యమవుతుందని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సినీ, వ్యాపార, రాజకీయ రంగాల్లో మురళీమోహన్ సక్సెస్ అయ్యారని ప్రశంసించారు. ఎంఎంఎం (మాగంటి మురళీమోహన్) 50 ఏళ్ల సినీప్రస్థానం కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లోని శిల్పకళావేదికలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీమోహన్ 50 ఏళ్ల సినీ, రాజకీయ, వ్యాపార విజయాలను వివరిస్తూ రూపొందించిన 'తెలుగునేల గౌరవం...తెలుగు సినీ గాండీవం'అనే పాటను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ చాలా రోజుల తర్వాత శిల్పకళావేదికకు రావడంతో పాత రోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు. ఒక్కొక్కరు ఒక్కో రంగానికే పరిమితం అవుతారని, సినీ రంగంలో ఎన్టీఆర్‌కు ఎవరూ సాటి లేరని, మళ్లీ ఆయన పుట్టి వస్తే తప్ప ఆయన పోషించిన పాత్రలు వేయడం సాధ్యం కాదని పేర్కొన్నారు. దేశ రాజకీయాలకు సరికొత్త నిర్వచనం చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని



ప్రశంసించారు. తెలుగు జాతి బతికున్నంత కాలం ఎన్టీఆర్ పేరు వినిపిస్తూనే ఉంటుందన్నారు. 350 సినిమాల్లో నటించిన మురళీమోహన్ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికల్లోనూ ప్రచారం చేశారని గుర్తు చేశారు. రాజమండ్రి ఎంపీగా గెలిచి ప్రజలకు సేవ చేశారని కొనియాడారు.. తాను హైటెక్ సిటీ నిర్మిస్తే పక్కనే జయభేరి ఎస్టేట్స్ పేరుతో బ్రహ్మాండంగా నిర్మాణాలు చేశారని గుర్తు చేశారు. 1100 మంది పేద విద్యార్థులను డాక్టర్లు, ఇంజినీర్లుగా చేసి వారి జీవితాలను మార్చారని ప్రశంసించారు. 1978లో తాను, వెంకయ్యనాయుడు ఒకేసారి రాజకీయాల్లోకి వచ్చామని, అప్పట్లో ఆయనను చూస్తే అసెంబ్లీ గడగడలాడేదని తెలిపారు. 1984లో ఎన్టీఆర్‌ను సీఎంగా తొలగిస్తే వెంకయ్యనాయుడు బీజేపీలో ఉన్నా ఎన్టీఆర్‌కు అండగా ఉండి సీఎం అయ్యేదాకా నిలబడ్డారని గుర్తు చేశారు. పదవులకు వన్నె తెచ్చిన వెంకయ్య నాయుడికి పద్మవిభూషణ్ పురస్కారం రావడం తెలుగుజాతికే గర్వకారణమని అన్నారు. దేశంలో మెరుగైన ఆర్థికవ్యవస్థకు కృషి చేసిన పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న రావడం సంతోషమన్నారు. పేదరికం లేని తెలుగుజాతిని చూడాలన్నదే తన ఆశయమని చంద్రబాబు పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కష్టపడాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# రవితేజ సినిమాపై ఇంట్రెస్టింగ్ అప్డేట్

**తెలంగాణ వీణ , సినిమా :** ప్రస్తుతం మాస్ మహారాజ్ రవితేజ హీరోగా నటించిన క్రేజీ యాక్షన్ ట్రీట్ చిత్రం "ఈగల్" తో తాను మళ్ళీ ట్రాక్ లోకి రాగా ఈ చిత్రంతో పాటుగా రవితేజ మరిన్ని సినిమాలు కూడా లైన్ లో ఉంచిన సంగతి తెలిసిందే. మరి ఈ చిత్రాల్లో తన హిట్ దర్శకుడు హరీష్ శంకర్ తో మరో చిత్రాన్ని చేస్తున్న సంగతి తెలిసిందే. ఆ సినిమానే "మిస్టర్ బచ్చన్". మరి ఈగల్ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తోనే తెరకెక్కిస్తున్న ఈ చిత్రం షూటింగ్ అయితే ఫుల్ స్వింగ్ లో ఇప్పుడు కంప్లీట్ అవుతుంది.లేటెస్ట్ గానే సినిమా రెండో షెడ్యూల్ కూడా కంప్లీట్ చేసేసినట్టుగా దర్శకుడు హరీష్ శంకర్ స్వయంగా అప్డేట్ అందించారు. అలాగే ఈ షెడ్యూల్ లో సినిమాటోగ్రాఫర్ అయనాంక్ బోస్ కి చాలా థాంక్స్ చెప్తున్నాను అని అలాగే సినిమా కోసం అహర్నిశలు కష్టపడుతున్న మాస్ మహారాజ్ రవితేజ గారికి మిలియన్ కొద్దీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని హరీష్ శంకర్ సినిమా స్పాట్ నుంచి కొన్ని ఫోటోలు షేర్ చేసి అప్డేట్ అందించారు.




# "12త్ ఫెయిల్" ని రికమెండ్ చేస్తున్న అల్లు హీరో

**తెలంగాణ వీణ , సినిమా :** రీసెంట్ గా బావుడికి సినిమా అందుకున్న పలు సాలిడ్ హిట్ చిత్రాల్లో టాలెంటెడ్ నటుడు విక్రాంత్ మెస్సి నటించిన ఇన్స్పిరేషనల్ చిత్రం "12త్ ఫెయిల్" కూడా ఒకటి. మరి దర్శకుడు విధు వినోద్ చోప్రా తెరకెక్కించిన ఈ చిత్రం ఆల్ ఇండియా మూవీ లవర్స్ అండ్ విమర్శకుల ప్రశంసలు అందుకుంది. మరి ఈ చిత్రంపై లేటెస్ట్ గా అల్లు వారి యంగ్ హీరో అల్లు శిరీష్ కొనియాడాడు.




తనకి ఈ చిత్రం అమితంగా నచ్చేసినట్టుగా తెలిపాడు. మిగతా వారికంటే కాస్త ఆలస్యంగా ఈ చిత్రం చూశానని కానీ ఈ చిత్రం చివరి వరకు చూస్తున్నంత సేపు నా కళ్ళు చెమర్చాయి. విక్రాంత్ మెస్సి, మేధా శంకర్ ఇతర తారాగణం అంతా మెస్మరైజ్ చేసారని అలాగే మాస్టర్ స్టోరీ టెల్లర్ దర్శకుడు విధు వినోద్ చోప్రా ఈ చిత్రాన్ని ఎంచుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపాడు.అలాగే ఇదే సందర్భంలో తాను కాలేజీ లో ఉన్నపుడు జర్నలిజం చదువుతున్న సమయంలో తన తండ్రి చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి అని మనల్ని రాజకీయ నాయకులు పాలిస్తూ ఉండవచ్చు కానీ దేశం, వ్యవస్థ అంతా కూడా బ్యూరోక్రేట్స్ వల్ల మాత్రమే రన్ అవుతుంది అని చెప్పారు. ఆ మాటలు మళ్ళీ ఈ చిత్రం చూస్తున్నపుడు గుర్తొచ్చాయని తెలిపాడు. ఇక ఫైనల్ గా ఇంకా ఈ చిత్రాన్ని ఎవరూ చూడనట్టు అయితే హాట్ స్టార్ లో ఉంది తప్పకుండా చూడాలి అంటూ రికమెండ్ చేసాడు.

# తొలిసారి అలాంటి పాత్రలో కనిపించనున్న హీరోయిన్..



**తెలంగాణ వీణ , సినిమా :** టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒకప్పుడు వరుస సినిమాలో టాప్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగింది రకుల్ ప్రీత్ సింగ్. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా ఈ బ్యూటీకి అవకాశాలు క్యూ కట్టేవి. అతి తక్కువ సమయంలోనే పాన్ ఇండియాలోనే తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. రామ్ చరణ్, ఎన్టీఆర్, రవితేజ వంటి స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. ఇక ఈ బ్యూటీకి అటు హిందీలోనూ ఆఫర్స్ వచ్చాయి. అక్కడ కూడా వరుస సినిమాలతో అలరించింది. కానీ హిందీలో ఆమెకు అనుకున్నంత క్రేజ్ మాత్రం రాలేదు. ఒకట్రెండు సినిమాలతో సరిపెట్టుకుంది రకుల్. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో ఒక్క సినిమా లేదు. కేవలం మూవీ ఈవెంట్స్, పార్టీస్ అంటూ కాలం గడిపేస్తుంది. అలాగే ఓటీటీలో వెబ్ సిరీస్ చేస్తుంది. కానీ అనుకున్న రేంజ్ లో మాత్రం క్రేజ్ రావడం లేదు. ఇక సినిమా అప్డేట్స్ మాత్రం ఇవ్వలేకపోతుంది. అటు త్వరలోనే తన ప్రియుడు జాకీ భగ్నానీతో పెళ్లి పీటలెక్కేందుకు రెడీ అయ్యింది. దీంతో ఈ బ్యూటీ సినీ ప్రయాణానికి ఇక ఫుల్ స్టాప్ పెట్టేసిందని ప్రచారం నడిచింది. ఈ క్రమంలో తాజాగా ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వైరలవుతుంది.కొన్నాళ్లుగా ఎలాంటి ఆఫర్స్ లేకుండా సైలెంట్ గా ఉన్న రకుల్ కు.. ఇప్పుడు భారీ పాన్ ఇండియా ప్రాజెక్టులో ఆఫర్ వచ్చినట్లుగా తెలుస్తోంది. బాలీవుడ్ డైరెక్టర్ నితేశ్ తివారి అత్యంత ప్రతిష్టాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ ప్రొడ్యూసర్స్, నిర్మాత అల్లు అరవింద్ అంతా కలిసి ఈమూవీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే కాస్టింగ్ పనులు ప్రారంభమయ్యాయి. అలాగే ప్రీ ప్రొడక్షన్, స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ మూవీలో బీటౌన్ హీరో రణబీర్ కపూర్ రాముడిగా.. న్యాచురల్ బ్యూటీ సాయి పల్లవి సీతగా కనిపించనుందని ప్రచారం నడుస్తుంది.అలాగే ఈ సినిమాలో రావణుడి పాత్రలో యష్ నటించనున్నారని.. హనుమంతుడిగా సన్నీ డియోల్ కనిపించనున్నారని టాక్ నడుస్తుంది. అయితే ఈ మూవీలో కీలకమైన శూర్పణఖ పాత్రను రకుల్ పోషించినట్లు సమాచారం. ఈ పాత్ర కోసం మేకర్స్ ఆమెను సంప్రదించగా.. వెంటనే ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని... త్వరలోనే లుక్ టెస్ట్ చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీలో విభీషణుడిగా విజయ్ సేతుపతి నటించనున్నారట.

# "కల్కి" కి హాలీవుడ్ లెవెల్ స్కోర్ ఇచ్చిన "యాత్ర 2" మ్యూజిక్ డైరెక్టర్

**తెలంగాణ వీణ , సినిమా :** మన సౌత్ ఇండియా సినిమా దగ్గర మోస్ట్ టాలెంటెడ్ సంగీత దర్శకులు లో కోలీవుడ్ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ కూడా ఒకడు. మరి తన కెరీర్ స్టార్టింగ్ లోనే తన మ్యూజిక్ అండ్ స్కోర్ తో మైండ్ బ్లాక్ చేసి అదరగొట్టాడు. ఇక ఇప్పుడు తన టాలెంట్ వరల్డ్ లెవెల్లో చూపించడానికి తహతహలాడుతున్న తాను ప్రభాస్ నటిస్తున్న అవైటెడ్ చిత్రం "కల్కి 2898ఎడి" సినిమా గ్లింప్స్ లో సాలిడ్ స్కోర్ ని అందించగా ఇప్పుడు తాను అందించిన థీమ్ మ్యూజిక్ కోసం వైరల్ గా మారింది.తాను లేటెస్ట్ గా చేసిన ఓ మ్యూజిక్ కాన్సర్ట్ లో కల్కి సినిమా మొత్తం థీమ్ మ్యూజిక్ ని ప్లే చేసాడు. దీనితో ఈ మ్యూజిక్ విన్న ఫ్యాన్స్ మాత్రం ఇది హాలీవుడ్ లెవెల్ అంటూ కొనియాడుతున్నారు. మరి సంతోష్ నుంచి జస్ట్ మొన్ననే రిలీజ్ అయ్యిన చిత్రం "యాత్ర 2" కి కూడా తన స్కోర్ తో ప్రాణం పోసిన సంగతి తెలిసిందే. ఇక కల్కి తో మాత్రం ఒక ఊహించని గ్రాండ్ ట్రీట్ ని తాను ఇవ్వబోతున్నాడు అని చెప్పాలి.




# ముంబై నుంచి రోహిత్ శర్మ ఔట్..?




**తెలంగాణ వీణ , క్రీడలు :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (IPL 2024) సీజన్-17 కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. అన్ని ఫ్రాంచైజీలు టోర్నీ కోసం ప్రణాళికలు సిద్ధం చేయడం ప్రారంభించాయి. ఇదిలా ఉంటే ముంబై ఇండియన్స్ జట్టులోని అంతర్గత వ్యవహారాలు ఇంకా చల్లారలేదని తేలిపోయింది. అది కూడా రోహిత్ శర్మ భార్య రితికా సజ్దే ద్వారా తెలియడం విశేషం. కొద్ది రోజుల క్రితం, ముంబై ఇండియన్స్ కోచ్ మార్క్ బౌచర్ నాయకత్వంలో మార్పును సమర్థించాడు. రోహిత్ శర్మకు బదులుగా హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా ఎంచుకోవడం క్రికెట్ నిర్ణయం మాత్రమే. అంతకు మించి ఏమీ లేదంటూ చెప్పుకొచ్చాడు.మార్క్ బౌచర్ ప్రకటన వీడియోపై రితికా సజ్దేహ వ్యాఖ్యానించారు. ఇందులో చాలా తప్పులు ఉన్నాయి' అంటూ కామెంట్ చేశారు. అంటే ముంబై ఇండియన్స్ కోచ్ చెబుతున్నది అబద్ధమని రితికా వ్యాఖ్యానించింది. రోహిత్ శర్మ భార్య వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, ముంబై ఇండియన్స్ కోచ్ ప్రకటన వీడియోను తొలగించారు. ఇప్పుడు ముంబై ఇండియన్స్, రోహిత్ శర్మల మధ్య అంతా బాగోలేదని రితికా సజ్దే బహిరంగంగా వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అలాగే రోహిత్ శర్మ ఈసారి ముంబై ఇండియన్స్ తరపున ఆడతాడా అనే ప్రశ్న కూడా తలెత్తింది.ఈ ప్రశ్నకు సమాధానం ప్రస్తుతానికైతే దొరకడం లేదు. కానీ ఐపీఎల్ ప్రారంభం అయ్యేలోపు ఈ విషయంపై క్లారిటీ వస్తుంది. ఐపీఎల్ ట్రేడ్ విండో ఇంకా కొనసాగడమే దీనికి కారణం. అంటే ఆటగాళ్ల బదిలీలకు ఇంకా స్థలం ఉంది. అయితే ఇక్కడ ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.ఐపీఎల్ ప్లేయర్ ట్రేడ్ రూల్స్ ప్రకారం వేలం తర్వాత ట్రేడ్ విండో ఓపెన్ అవుతుంది. IPL ప్రారంభానికి ఒక నెల ముందు వరకు ఆటగాళ్లను విక్రయించవచ్చు లేదా బదిలీ చేయవచ్చు. ఈ ఆప్షన్ ద్వారా రోహిత్ శర్మ మరో జట్టులోకి వెళ్లవచ్చు. అయితే, ఇప్పుడు ట్రేడ్ విండో ముగింపు దశకు వచ్చింది. అంటే, మార్చి 22 నుంచి ఐపీఎల్ ప్రారంభమైతే, ట్రేడ్ విండో ఫిబ్రవరి 22తో ముగుస్తుంది. దీని తర్వాత, ఆటగాళ్లను బదిలీ చేయడం లేదా విక్రయించడం సాధ్యం కాదు. అందువల్ల, మరో రెండు వారాల్లో ట్రేడింగ్ జరిగితే మాత్రమే హిట్‌మ్యాన్ మరో జట్టు కోసం ఆడగలడు.ఇక్కడ గమనించవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే, ట్రేడ్ విండో ఎంపిక ఫ్రాంచైజీకి మాత్రమే. అంటే, రోహిత్ శర్మ స్వయంగా ఈ ఎంపికను పొందలేడు. ముంబై ఇండియన్స్ ఫ్రాంచైజీ రోహిత్ శర్మను బదిలీ చేయాలి లేదా విక్రయించాలి. ఇప్పుడు ట్రేడ్ విండో ముగిసినందున, రాబోయే రెండు వారాల్లో రోహిత్ శర్మను విక్రయించడానికి లేదా బదిలీ చేయడానికి ముంబై ఇండియన్స్ జట్టు చొరవ తీసుకోవాలి. అంటే, రోహిత్ శర్మ మరో జట్టుకు ఆడగలడు. లేదంటే ఈసారి కేవలం ఆటగాడిగా ముంబై ఇండియన్స్‌కు ఆడాల్సి ఉంటుంది. అందుకే, మరో రెండు వారాల్లో ముంబై ఇండియన్స్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ఇప్పుడు ఆసక్తిగా మారింది.

# నేను అతడి వీరాభిమానిని..




**తెలంగాణ వీణ , క్రీడలు :** టీమిండియా స్టార్ పేసర్, వరల్డ్ నంబర్ 1 బౌలర్ జస్ప్రీత్ బుమ్రాపై దిగ్గజ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. వైజాగ్ టెస్టు మ్యాచ్‌లో గెలుపుపై స్పందిస్తూ.. అసాధారణ బౌలింగ్ చేశాడని, అసలుసిసలైన ప్రదర్శన చేసిన ఆటగాడు జస్ప్రీత్ బుమ్రా అని ప్రశంసించాడు. అసలైన ఫెర్మార్మర్ బూమ్‌బాల్(బుమ్రా) అని, ప్రస్తుతం 14 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడని, టెస్ట్ బౌలర్‌లో నంబర్ 1 ర్యాంక్‌లో ఉన్నాడని పొగిడాడు. నంబర్ 1 ర్యాంకు సాధించడమంటే హిమాలయ శిఖరాన్ని తాకడమేనని, తాను బుమ్రా వీరాభిమానినని అశ్విన్ వ్యాఖ్యానించాడు. ఈ మేరకు తన యూట్యూబ్ ఛానెల్‌లో అశ్విన్ మాట్లాడాడు. కాగా జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం ప్రపంచ నంబర్ 1 టెస్ట్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. స్వదేశంలో ఇంగ్లండ్‌పై జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో రాణించడం ద్వారా తన స్థానాలను మెరుగుపరచుకున్నాడు. వైజాగ్ టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 45 పరుగులు ఇచ్చి 6 వికెట్లు తీసి మ్యాచ్‌ను మలుపుతిప్పాడు.ఇంగ్లండ్, ఇండియా టెస్టు సిరీస్‌లో బుమ్రా అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడని అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ఇక వైజాగ్ టెస్టులో ఇంగ్లండ్‌కు 399 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించడంలో తన సెంచరీతో కీలక పాత్ర పోషించిన యువ బ్యాటర్ శుభ్‌మాన్ గిల్‌ను కూడా అశ్విన్ మెచ్చుకున్నాడు. అనుభవజ్ఞుడిలా ఆడాడని కొనియాడాడు. శుభ్‌మాన్ గిల్ ప్రతిభపై ఎలాంటి సందేహం లేదని, సెంచరీలు సాధించగల సమర్థవంతమైన ఆటగాడని పేర్కొన్నాడు. ఇదిలావుండగా స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక మైలురాయికి చేరువలో ఉన్నాడు. మరో వికెట్ తీస్తే టెస్టులో 500 వికెట్లు తీసిన బౌలర్‌గా అవతరించనున్నాడు.